ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 16-9-2025 సంపుటి : 1 సంచిక :94 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## నా టైం వేస్ట్ చేస్తున్నట్లే!.. నాటోపై ట్రంప్ వ్యాఖ్యలు

రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా నాటోను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు.



రష్యా చమురు కొనుగోలు చేస్తున్నందుకు భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై భారీ సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా నాటోను ఉద్దేశిస్తూ మిగతా 2లో

## మా దేశం మాక్కావాలి:లండన్ వీధులు రక్తసిక్తం

లండన్ లో ఆందోళనకారులు రోడ్డెక్కారు. యాంటీ- ఇమ్మిగ్రేషన్ పై గళమెత్తారు.



లండన్ లో ఆందోళనకారులు రోడ్డెక్కారు. యాంటీ- ఇమ్మిగ్రేషన్ పై గళమెత్తారు. నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్లకార్డులను ప్రదర్శించారు. వెస్ట్‌మిన్‌స్టర్ బ్రిడ్జి హౌస్ ఆఫ్ పార్లమెంట్ వద్ద మిగతా 2లో

## గాజా సిటీపై దాడులు ఉధృతం


32 మంది మృత్యువాత

గాజా నగరం వీడి వెళ్లిపోవాలంటూ పౌరులకు ఓ వైపు హెచ్చరికలు జారీ చేస్తూనే ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది.



గాజా సిటీ: గాజా నగరం వీడి వెళ్లిపోవాలంటూ పౌరులకు ఓ వైపు హెచ్చరికలు జారీ చేస్తూనే ఇజ్రాయెల్ ఆర్మీ వైమానిక దాడులను తీవ్రతరం చేసింది. మిగతా 2లో

## డయేరియా బాధితులకు సరైన వైద్య చికిత్స అందించడం లేదు'



- విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత మల్లాది విష్ణు విమర్శించారు.
- న్యూ రాజరాజేశ్వరి పేటలో డయేరియా బాధితుల వైద్య శిబిరాన్ని మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, కార్పోరేటర్ దేవిలు పరామర్శించారు.
- 'న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డారు. మిగతా 2లో

ఇంకా మిథ్యగానే భూ సమస్యల పరిష్కారం
క్షేత్రస్థాయి సిబ్బందికి దశ, దిశ కరువు
పల్లె ముఖమే చూడని జిల్లా బాస్‌లు ఎందరో
ప్రభుత్వం తీరు మారాలంటున్న నిపుణులు
ప్రజాక్షేత్రంలో మమేకం కావడంతో పాటు పల్లెలు, పట్టణాల అభివృద్ధిపై దృష్టి అవసరం

తెలుగు సంస్కృతి, చరిత్ర, సాహిత్యం, కళలు ఉట్టిపడేలా ప్రాజెక్టు
అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం, ఐకానిక్ వంతెనపై సీఎం సమీక్ష
ఎన్టీఆర్ విగ్రహం నమూనాలను పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు
క్రికెట్, హాకీ టీమ్‌లకు ఏపీ సీఎం చంద్రబాబు అభినందనలు
తిరుపతిలో అత్యాధునిక బస్ స్టేషన్ నిర్మాణం: సీఎం చంద్రబాబు

తెలుగువారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు.
తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలని సూచించారు.
తన క్యాంపు కార్యాలయంలో నిన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై సీఎం సమీక్షించారు.

# తీరు మారాలి!


అమరావతిలో తెలుగు వైభవంగా ఎన్టీఆర్ స్మృతివనం

నివేదికలు, లెక్కలు, సమీక్షలతోనే కలెక్టర్లు కుస్తీ

ప్రభుత్వ ఆదేశాలతో వారంలో ఎక్కువ టైం వీటికే

ప్రజాక్షేత్రంలో కనిపించని అభివృద్ధి ముద్ర

తెలుగువారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కలగలిపి తెలుగు వైభవంగా అమరావతిలో నిర్మించే ఎన్టీఆర్ స్మృతివనం ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, భాష, సాహిత్యం, కళలు, ప్రాచీన చరిత్ర తదితర మిగతా 2లో



ఏపీ సీఎం చంద్రబాబు భారత పురుషుల క్రికెట్ జట్టు, మహిళల హాకీ జట్టుకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. ఆసియా కప్ 2025లో రజత పతకం గెలిచిన మహిళల హాకీ జట్టును అభినందించారు.వారు దేశం గర్వపడేలా చేశారని పేర్కొన్నారు. టీమ్ వర్క్, పోరాట స్ఫూర్తిని చూపారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## రోజాకు పవన్‌ను విమర్శించే అర్హత లేదు



- జబర్దస్త్ లో విన్యాసాలు చేసిన రోజాకు పవన్ పై మాట్లాడే అర్హత ఉందా?
- మాజీ మంత్రి రోజాపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రస్థాయిలో విమర్శలు
- పవన్ ను విమర్శించే నైతిక అర్హత రోజాకు లేదంటూ ఫైర్
- పర్యాటక మంత్రిగా రోజా రాష్ట్రాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్న
- మీకు కబ్జాలు, దొంగ వ్యాపారాలు ఉన్నాయంటూ సంచలన ఆరోపణలు మిగతా 2లో

## బద్వేల్‌కు తరలిపోయిన కంపెనీ

సూపర్ సిక్స్‌పై.. వైకాపా నేతలవి అసత్య ప్రచారాలు

నెల్లూరు జిల్లా ఆత్మకూరు లో ఏర్పాటు చేయాల్సిన కంపెనీ కడప జిల్లా బద్వేల్ కు తరలిపోయిన విషయం తెలిసిందే.

వైసీపీ నేతలపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



నెల్లూరు జిల్లా ఆత్మకూరు లో ఏర్పాటు చేయాల్సిన కంపెనీ కడప జిల్లా బద్వేల్ కు తరలిపోయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది.వైసీపీ నేతలపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లా కు కూటమి ప్రభుత్వంలో మిగతా 2లో

## మహిళా సాధికారత కమిటీ సదస్సులో ఫలవంతమైన చర్చలు



మహిళా సాధికారతకు అనేక పథకాలు తీసుకొచ్చాం

చట్టసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సులో మొదటి రోజు ఫలవంతమైన చర్చలు జరిగాయని, ప్రారంభోత్సవం అనంతరం రెండు అంశాలపై చర్చించామని మహిళా సాధికారత పార్లమెంటరీ కమిటీ ఛైర్ పర్సన్ పురందేశ్వరి తెలిపారు. మిగతా 2లో

## ఆయన సేవలు చిరస్మరణీయం

ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం.

భారతదేశపు గొప్ప ఇంజనీరింగ్ మేధావి, భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి.

ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ తేదీని దేశం మొత్తం ఇంజనీర్స్ డేను నిర్వహించుకుంటుండడం తెలిసిందే.

ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.



భారతదేశపు గొప్ప ఇంజనీరింగ్ మేధావి, భారత రత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఈ తేదీని దేశం మొత్తం ఇంజనీర్స్ డేను నిర్వహించుకుంటుండడం తెలిసిందే. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇంజనీర్లందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎన్నో తాగు, సాగునీటి ప్రాజెక్టుల రూపశిల్పి, దేశం గర్వించదగ్గ ఇంజనీరింగ్ నిపుణులు మిగతా 2లో

## వదిలిపెట్టం.. సాధించి తీరుతాం



- కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
- తెలంగాణకు రావాల్సిన నీటివాటలో ఒక్క చుక్క నీరు కుడా వదులుకునే ప్రసక్తేలేదని ఆయన తేల్చిచెప్పారు.

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి మిగతా 2లో


ఆరుగురు కార్మికుల మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్
రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించాలి: కేటీఆర్ సవాల్
ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయమని జోస్యం
గ్రూప్-1 పోస్టులను రూ.1,700 కోట్లకు అమ్ముకున్నారని తీవ్ర ఆరోపణ
యూరియాను కాంగ్రెస్ నేతలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని మండిపాటు

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి

200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?

ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి

అధికారంలోకి రాగానే బాధితులకు న్యాయం చేస్తామని హామీ



గద్వాలను జిల్లా కేంద్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు.'రైలు కింద తలపెడతాను కానీ, పార్టీ మారబోనని గతంలో కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఇప్పుడేమో అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు చెప్పారు. అయన పార్టీ మారుతున్నది.. నియోజకవర్గ అభివృద్ధి కోసమా..? సొంత అభివృద్ధి కోసమా? పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయి.

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 8 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని మిగతా 2లో

## 26 మంది ప్రాణాల కంటే డబ్బే ముఖ్యమా?



- ఆసియా కప్ లో నేడు ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్
- పహల్గామ్ లో మతం అండిగి 26 మందిని చంపేశారన్న ఒవైసీ
- మ్యాచ్ వద్దని చెప్పే దమ్ము మీకు లేదా అని యూపీ, అసోం సీఎంలకు ప్రశ్న మిగతా 2లో

## నా టైం వేస్ట్ చేస్తున్నట్లే!.. నాటోపై ట్రంప్ వ్యాఖ్యలు

కీలక వ్యాఖ్యలు చేశారు.నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేయడంతోపాటు, చైనాపై సుంకాలు విధించినప్పుడే ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగుస్తుందన్నారు. లేదంటే తన సమయంతోపాటు అమెరికా డబ్బునూ వృథా చేస్తున్నట్లేనని అన్నారు. మరోవైపు మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించాలన్నారు.నాటో దేశాలు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుండటం షాక్‌కు గురిచేస్తోందని సొంత సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ఈ చర్యలే రష్యాతో చర్చలు, బేరసారాల శక్తిని చాలా బలహీన పరుస్తున్నాయని చెప్పారు. ఇందుకు నాటో దేశాలపై విమర్శలు చేసిన ట్రంప్.. యుద్ధంలో విజయం సాధించాలనే పూర్తి నిబద్ధత వారిలో కనిపించడం లేదన్నారు.చమురుపై నాటో నిషేధంతోపాటు చైనాపై 50 నుంచి 100శాతం సుంకాలు విధించడం వంటి చర్యలు ఈ యుద్ధం ముగింపునకు దోహదపడతాయన్నారు. రష్యాపై బీజింగ్ పట్టు సాధించిందని.. సంకాలు విధించడం ద్వారా దీన్ని బలహీనపరచవచ్చని అన్నారు. ఈ యుద్ధానికి మునుపటి అధ్యక్షుడు బైడెన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలే కారణమని మరోసారి ఆరోపించారు. రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దేశాలపై టారిఫ్‌లు విధించాలని ఈయూ, జీ7 దేశాలకు విజ్ఞప్తి చేసిన మరుసటి రోజే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మా దేశం మాక్కావాలి:లండన్ వీధులు రక్తసిక్తం

జరిగిన యునైటెడ్ ది కింగ్‌డమ్ ర్యాలీలో పాల్గొన్నారు.యూనియన్ జాక్, సెయింట్ జార్జ్ ఇంగ్లాండ్ జెండాలను ప్రదర్శించారు. అతివాద కార్యకర్త టామీ రాబిన్సన్ ఈ నిరసనలకు నాయకత్వాన్ని వహించారు. వలస వాదానికి వ్యతిరేకంగా ఉద్యమించారు.లక్షమందికి పైగా స్థానికులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పలుచోట్ల దాడులు సైతం చోటు చేసుకున్నాయి. ఆందోళనకారులు పోలీసులతో ఘర్షణ పడ్డారు. పోలీసులపై పిడిగుద్దులతో విరుచుకుపడ్డారు. వారిపై బాటిళ్లను విసిరికొట్టారు. చేతికి అందిన వస్తువులతో దాడికి దిగారు. ఈ ఘటనల్లో పలువురు పోలీసులు గాయపడ్డారు. ఆందోళనకారులకు గాయాలయ్యాయి. వారిని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. ఈ ఘటనల్లో 25 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఫెస్టివల్ ఆఫ్ ది ఫ్రీడమ్ పేరుతో టామీ రాబిన్సన్ ఈ నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. బ్రిటన్ వ్యాప్తంగా దీనికి మంచి మద్దతు లభించింది. లక్షమందికి పైగా ఆందోళనకారులు దీనికి తరలివచ్చారు. స్టాండ్ అప్ టు రేసిజం విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రదర్శన నిర్వహించినట్లు ది గార్డియన్ తెలిపింది. తొలుత 10,000 మందితో ఈ నిరసన ప్రదర్శన ప్రారంభం కాగా.. క్రమంగా ఈ సంఖ్య 1,50,000కు చేరినట్లు వివరించింది.

## గాజా సిటీపై దాడులు ఉధృతం

తాజా దాడుల్లో కనీసం 32 మంది చనిపోయారని షిఫా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మృతుల్లో 12 మంది చిన్నారులు కూడా ఉన్నారని వెల్లడించాయి. శుక్రవారం రాత్రి నుంచి శనివారం ఉదయం వరకు దాడులు కొనసాగాయి. షేక్ రద్వాన్ ప్రాంతంలోని ఓ నివాసంపై జరిగిన దాడిలో తల్లి, ఆమె ముగ్గురు పిల్లలు సహా కుటుంబంలోని 10 మంది మృత్యువాతపడ్డారు. ఇజ్రాయెల్ ఆర్మీ శనివారం సోషల్ మీడియా వేదికలపై మరోసారి పాలస్తీనియన్లకు హెచ్చరికలు జారీ చేసింది. హమాస్ శ్రేణులు నిఘాకు వాడుకుంటున్నాయనే సాకుతో గాజా నగరంలోని సుమారు వంద బహుళ అంతస్తులను ఇజ్రాయెల్ ఇటీవలి కాలంలో నేలమట్టం చేయడం తెల్సిందే. తక్షణమే గాజా నగరాన్ని వీడి దక్షిణ ప్రాంతానికి వెళ్లాలని అందులో అల్టిమేటం జారీ చేసింది. అయితే, చాలా మంది ఎక్కడికి వెళ్లే పరిస్థితుల్లో లేరు. అధిక రవాణా ఖర్చులు, నివాస సమస్య తీవ్రంగా ఉంది. దీంతోపాటు ఇప్పటికే పలుమార్లు ఒక చోటు నుంచి మరోచోటుకు మారుతూ వస్తున్న వారు సైతం గాజాలో ఎక్కడికి వెళ్లినా ఇజ్రాయెల్ ఆర్మీ దాడులు తప్పవనే నిస్పృహతో ఉండటం కారణాలుగా ఉన్నాయి. గాజా నగరం, చుట్టుపక్కల ప్రాంతాల్లో 10 లక్షల మందిలో ఇప్పటివరకు 2.5 లక్షల మంది దక్షిణాదిన ఏర్పాటు చేసిన మానవతా జోన్‌వైపు వెళ్లినట్లు ఆర్మీ ప్రతినిధి అవిచయ్ అడ్రీ అంటున్నారు. గాజా ప్రజలకు తాత్కాలికంగా నీడ కల్పించేందుకు ఉద్దేశించిన 86 వేల టెంట్లు, ఇతర సరఫరాలను ఇజ్రాయెల్ ఆర్మీ లోపలికి అనుమతించడం లేదని ఐరాస తెలిపింది. నెలలుగా కొనసాగుతున్న దిగ్బంధం కారణంగా 24 గంటల వ్యవధిలో పోషకాహార లోపంతో ఏడుగురు చనిపోయారని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. దీంతో, యుద్ధం మొదలయ్యాక పోషకాహార లోపం సంబంధ కారణాలతో చనిపోయిన వారి సంఖ్య 420కి చేరుకోగా, వీరిలో 145 మంది చిన్నారులే ఉన్నారని వివరించింది. 2023 అక్టోబర్ 7న హమాస్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ సాగించిన దాడుల్లో ఇప్పటివరకు 64,803 మంది చనిపోయారని గాజా ఆరోగ్య విభాగం పేర్కొంది. వీరిలో సగం మంది మహిళలు, చిన్నారులేనంది.

### డయేరియా బాధితులకు సరైన వైద్య చికిత్స అందించడం లేదు'

విజయవాడ నగరంలోని న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డా ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేదని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత మల్లాది విష్ణు విమర్శించారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో డయేరియా బాధితుల వైద్య శిబిరాన్ని మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శైలజ రెడ్డి, కార్పొరేటర్ దేవిలు పరామర్శించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ.. 'న్యూ రాజరాజేశ్వరి పేటలో 300 మందికి పైగా డయేరియా బారిన పడ్డారు. ఇంకా వందమందికి పైగా జీజీహెచ్ లో చికిత్స తీసుకుంటున్నారు. డయేరియా ప్రబలి నాలుగు రోజులు అయినా ప్రభుత్వంలో సరైన స్పందన లేదు. అధికార యంత్రాంగం తూతు మంత్రంగా వ్యవహరిస్తోంది. డయేరియా బాధితులకు సరైన వైద్య చికిత్స కూడా అందించడం లేదు. మంత్రులు మొక్కుబడిగా డయేరియా బాధితులను చూసేందుకు వస్తున్నారు. ఆరోగ్య శాఖ మంత్రి, మున్సిపల్ శాఖ మంత్రి డయేరియా విషయంలో మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదం. డయేరియాతో కళ్ళు ఎదుటే ఒక వ్యక్తి చనిపోతే అది డయేరియా మృతి కాదని కప్పిపుచ్చే చర్యలను ప్రభుత్వం, అధికార యంత్రాంగం చేస్తోంది. డయేరియా కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. డయేరియా పరబలి నాలుగు రోజులైనా నేటికీ రిపోర్టు ఇవ్వకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

## రోజాకు పవన్‌ను విమర్శించే అర్హత లేదు

పాలనను గాలికొదిలేసి పవన్ కల్యాణ్ ప్రజాధనంతో సినిమాలు, షూటింగులు అంటూ తిరుగుతన్నాడని వైసీపీ నేత రోజా విమర్శలు చేసిన సంగతి తెలిసిందే.ఈ వ్యాఖ్యలపై జనసేన నాయకుడు, మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. జబర్దస్త్ లో రోజా పాల్గొనలేదా అని ప్రశ్నించారు. జబర్దస్త్ లో అనేక విన్యాసాలు చేసిన రోజాకు మాట్లాడేందుకు అర్హత ఉందా అని అడిగారు.పర్యాటకమంత్రిగా రోజా ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పవన్ కల్యాణ్ అలసత్వం వహించలేదని అన్నారు. మీకు కబ్జాలు దొంగ వ్యాపారాలు ఉన్నాయని, పవన్ కల్యాణ్ కు సినిమాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. మీరు మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయకుండా పవన్ కల్యాణ్ ను ఎలా విమర్శిస్తారని నిలదీశారు.మాజీ మంత్రి, వైసీపీ మహిళా నేత రోజాపై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్‌ను విమర్శించే ముందు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. పవన్ కల్యాణ్‌పై రోజా చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ, ఆమె నైతికతను, గతంలో మంత్రిగా ఆమె పనితీరును దుర్గేశ్ సూటిగా ప్రశ్నించారు.

## వదిలిపెట్టం.. సాధించి తీరుతాం

ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణకు రావాల్సిన నీటివాటలో ఒక్క చుక్క నీరు కుడా వదులుకునే ప్రసక్తేలేదని ఆయన తేల్చిచెప్పారు. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు దేశరాజధాని ఢిల్లీలో జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తాను స్వయంగా పాల్గొనబోతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో 23 నుండి 25 వరకు జరగనున్న కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్-2 విచారణలో తెలంగాణ ప్రభుత్వం అనుసరించాల్సిన అంశంపై శనివారం ఆయన కార్యాలయంలో న్యాయనిపుణులు, నీటిపారుదల రంగ నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఇదే అంశంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుని ఢిల్లీకి చేరుకుని సమీక్షిస్తారని ఆయన వెల్లడించారు.

## 26 మంది ప్రాణాల కంటే డబ్బే ముఖ్యమా?

భారత్, పాకిస్థాన్ మధ్య ఈరోజు జరగనున్న ఆసియా కప్ క్రికెట్ మ్యాచ్ రాజకీయంగా తీవ్ర దుమారాన్ని రేపుతోంది. ఇటీవల జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడడాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలు విపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుబడుతున్నాయి. దేశ భద్రత, పౌరుల ప్రాణాల కంటే ప్రభుత్వానికి డబ్బే ముఖ్యమా? అని నేరుగా ప్రశ్నిస్తున్నాయి.ఈ అంశంపై ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. "పహల్గామ్‌లో మన 26 మంది పౌరులను మతం అడిగి మరీ కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడవద్దని చెప్పే దమ్ము మీకు లేదా?" అని అసోం, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రులను ఉద్దేశించి ఆయన ప్రశ్నించారు. ఈ ఒక్క మ్యాచ్ ద్వారా బీసీసీఐకి వచ్చే రూ.2000 కోట్లు, రూ.3000 కోట్లు 26 మంది పౌరుల ప్రాణాల కన్నా ఎక్కువైపోయాయా? అని నిలదీశారు.

## 'నా బ్రెయిన్ విలువ రూ.200 కోట్లు'

కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నాకు నెలకు రూ.200కోట్ల ఆదాయం వస్తుంది. ఎవర్ని మోసం చేసి సంపాదించాల్సి ఖర్మ పట్టలేదంటూ నితిన్ గడ్కరీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా వాతావరణ కాలుష్యం తగ్గింపుతో పాటు ఇతర ఉపయోగాల్ని దృష్టిలో ఉంచుకుని 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాలు జరపాలంటూ కేంద్రం నిర్ణయించింది. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాల అంశంలో తన కుటుంబం ఆర్థికంగా లబ్ది పొందుతోందంటూ వచ్చిన ఆరోపణల్ని గడ్కరీ ఖండించారు.నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. 'ఈ సందర్భంగా నా బ్రెయిల్ విలువ రూ.200కోట్లు.. నేను మోసంతో కాదు, నిజాయితీతో సంపాదిస్తున్నాను. నా కుమారులు వ్యాపారంలో ఉన్నారు. నేను వారికి సలహాలు ఇస్తాను. కానీ మోసం చేయను. ఇటీవల నా కుమారుడు ఇరాన్ నుంచి 800 కంటైనర్ల యాపిల్స్‌ను దిగుమతి చేశాడు. అలాగే 1000 కంటైనర్ల అరటిపళ్లను ఎగుమతి చేశాడు'అని చెప్పారు.

# తీరు మారాలి!

అంశాలకు పెద్దపీట వేస్తూ దీనిని చేపట్టాలని సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో నిన్న ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుపై సీఎం సమీక్షించారు. అమరావతిలోని నీరుకొండ వద్ద చేపట్టనున్న ఈ ప్రాజెక్టులోని అంశాలను అధికారులు సీఎంకు వివరించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రాచీన తెలుగు చరిత్రతో పాటు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయిన అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు లాంటి విశిష్ట వ్యక్తుల విగ్రహాలు, సంస్కృతి, సంప్రదాయాలు, భాష, లిపికి చెందిన వివరాలను కూడా తెలియచెప్పేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలుగు ప్రజల ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిని కూడా ప్రతిబింబించేలా ప్రాజెక్టు చేపట్టాలన్నారు.182 మీటర్ల ఎత్తైన ఎన్టీఆర్ విగ్రహ స్మృతి వనం ప్రాజెక్టుకు అనుబంధంగా నీరుకొండ రిజర్వాయర్‌ను తీర్చిదిద్దా లన్నారు. ప్రత్యేకించి పర్యాటకులు పెద్ద ఎత్తున సందర్శించేందుకు అనువుగా ఆకర్షణల్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గుజరాత్‌లో నిర్మించిన స్టాచ్యూ ఆఫ్ యూనిటీ ప్రాజెక్టును కూడా పరిశీలించాలని సీఎం పేర్కొన్నారు. అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై చేపట్టనున్న ఐకానిక్ వంతెన డిజైన్లను కూడా సీఎం పరిశీలించారు. అంతర్జాతీయస్థాయి ప్రమాణాలతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అంతకముందు ఎన్టీఆర్ విగ్రహ నమూనాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఏపీ సీఎం చంద్రబాబు భారత పురుషుల క్రికెట్ జట్టు, మహిళల హాకీ జట్టుకు 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు. ఆసియా కప్ 2025లో రజత పతకం గెలిచిన మహిళల హాకీ జట్టును అభినందించారు.వారు దేశం గర్వపడేలా చేశారని పేర్కొన్నారు. టీమ్ వర్క్, పోరాట స్ఫూర్తిని చూపారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఆసియా కప్ 2025లో భాగంగా నిర్వహించిన టీ20 క్రికెట్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై గెలిచిన భారత పురుషుల జట్టుకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. గొప్ప విజయం సాధించారని కొనియాడారురాష్ట్రంలో అన్ని బస్‌స్టేషన్లు ఆధునికీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. రోజురోజుకు పెరుగుతోన్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని తిరుపతిలో అత్యాధునిక బస్‌స్టేషన్ నిర్మించాలని ఆదేశించారు.అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని, భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతి బస్సుకు ఛార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. దీనికి మొత్తం 5 మోడల్స్‌ను చంద్రబాబు పరిశీలించారు. వీటిని మరింత అభివృద్ధి చేసేందుకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.తిరుపతిలో నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. హెలిప్యాడ్ సౌకర్యంతోపాటు రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలన్నారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలను తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించతలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది యాత్రికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రాబోతున్నాయి

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.గట్టు ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం దాదాపు పూర్తి చేసిందని, అలాంటి పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని విమర్శించారు. జోగులాంబ జిల్లా గద్వాలలోని తేరు మైదానంలో నిర్వహించిన 'గద్వాల గర్జన' బహిరంగ సభలో కేటీఆర్ ప్రసంగించారు. గద్వాలను జిల్లా కేంద్రంగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు.'రైలు కింద తలపెడతాను కానీ, పార్టీ మారబోనని గతంలో కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఇప్పుడేమో అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నట్లు చెప్పారు. ఆయన పార్టీ మారుతున్నది.. నియోజకవర్గ అభివృద్ధి కోసమా..? సొంత అభివృద్ధి కోసమా? పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయి. పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టు చాలా సీరియస్‌గా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసురుతున్నా. 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి.. ఎన్నికలకు రావాలి. కాంగ్రెస్ నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకుంటున్నారు. గ్రూప్-1 ఉద్యోగాలు కూడా అమ్ముకున్నారు. రాష్ట్రం దివాళా తీసిందని సీఎం అంటే..ఎవరైనా అప్పు ఇస్తారా? ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక పోరాటంలో భారత రాష్ట్ర సమితి అండగా ఉంటుంది" అని కేటీఆర్ అన్నారు.తెలంగాణ రాజకీయాలు మరోమారు వేడెక్కాయి. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల విషయంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్ విసిరారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించి ఎన్నికలకు వస్తే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని అన్నారు. "రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే, నీవు మగాడివైతే ఆ 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించు. ఎన్నికల్లో చూసుకుందాం" అని వ్యాఖ్యానించారు. రాబోయే ఆరు నుంచి తొమ్మిది నెలల్లో రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.గద్వాల బీఆర్ఎస్ సభలో కేటీఆర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఆయన నిజంగా మగాడైతే ఆ పది మంది ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు ఎవరి పనితీరు బాగుందో నిర్ణయిస్తారు" అని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆ మాటను ఎందుకు గుర్తుచేసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. "అవసరమైతే రైలు కింద తలపెడతా కానీ కాంగ్రెస్‌లో చేరను అని చెప్పిన వ్యక్తి ఆయనే. ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ మారాను అంటున్నారు. అది నిజంగా నియోజకవర్గ అభివృద్ధి కోసమా లేక ఆయన సొంత అభివృద్ధి కోసమా?" అని నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ పలు సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో 563 గ్రూప్-1 ఉద్యోగాలను ఒక్కొక్కటి రూ. 3 కోట్ల చొప్పున అమ్ముకున్నారని, దీని ద్వారా దాదాపు రూ.1,700 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. రైతులకు అందాల్సిన యూరియాను కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని... రైతులు ఎండలో, వానలో యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆయన మండిపడ్డారు.శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్‌ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు."అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్-ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు.

## బద్వేల్‌కు తరలిపోయిన కంపెనీ

తాగు, సాగు నీరు అందించలేకపోతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఇందుకు టీడీపీ నాయకులు సైతం స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఎత్తి చూపుతూ విమర్శలు కురిపిస్తున్నారు.తాజాగా నంద్యాల జిల్లా సోమశిల ప్రాజెక్టు రెండు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని పెన్నా నదిలోకి మంత్రి ఆనం విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. మాజీ మంత్రి మేకపాటి రాజమోహన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణాపురం దగ్గర నవోదయ స్కూలు ఏర్పాటుకు భూమి ఇచ్చి వైసీపీ నేతలు మూడింతల ప్రభుత్వ భూమిని తీసుకున్నారని ఆరోపించారు. నియోకవర్గంలో చెరువులను చెడగొట్టి రైతులకు నీరు లేకుండా చేశారని మండిపడ్డారు. రైతుల హక్కులను హరించే చట్టాన్ని తీసుకొచ్చి వారిని నాశనం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాలను రద్దు చేశామని తెలిపారు. గత 20 ఏళ్లలో ఉదయగిరి, మర్రిపాడు మండలాలకు మేకపాటి కుటుంబం గుక్కెడు నీళ్లు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనుల్లో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని చెప్పారు.రైతుల హక్కులను హరించే చట్టాన్ని తీసుకొచ్చి వారిని నాశనం చేయాలని గత వైకాపా ప్రభుత్వం చూసిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు.అందుకే కూటమి ప్రభుత్వం రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నా.. వైకాపా నాయకులు మాత్రం అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి ఆనం ఆదివారం నంద్యాల జిల్లాలోని సోమశిల జలాశయం రెండు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని పెన్నా నదిలోకి విడుదల చేశారు. అనంతరం జలహారతి ఇచ్చారు. జలాశయంలో 74 టీఎంసీల నీటి నిల్వ స్థిరంగా ఉండేలా నియంత్రిస్తామన్నారు. 20 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేస్తామని తెలిపారు.మాజీ మంత్రి మేకపాటి గౌతంరెడ్డిపై మంత్రి ఆనం ఫైర్ అయ్యారు. గడిచిన 20 ఏళ్లుగా ఉదయగిరి, మర్రిపాడు మండలాలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని మేకపాటి కుటుంబం ఇప్పుడు ప్రశ్నించేందుకు ముందుకు వస్తోందని దుయ్యబట్టారు. సోమశిల హైలెవెల్ కెనాల్ పనుల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. "గత ఐదేళ్లలో ఆత్మకూరు నియోజకవర్గంలో కమీషన్ల కోసం ఉన్న చెరువులను చెడగొట్టి రైతులకు నీరు లేకుండా చేశారు. అప్పట్లో కృష్ణాపురం దగ్గర నవోదయ పాఠశాల కోసం భూమిని ఇచ్చి.. దానికంటే మూడింతల ప్రభుత్వ భూమి లాక్కున్నారు. మీరు ప్రజా ప్రతినిధులా? గత ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గానికి వచ్చిన కంపెనీని జగన్ బద్వేల్‌కు తరలిస్తే ఆపే దిక్కు మేకపాటి కుటుంబానికి లేదు" ఆనం విమర్శించారు.అప్పుడు ప్రధానిగా ఉన్న నెహ్రూ ఈశాన్య ప్రాంత ప్రజలకు చేసిన గాయాలు నేటికీ మానిపోలేదు. ప్రస్తుత తరం కాంగ్రెస్ ఆ గాయాలపై ఇప్పటికీ ఉప్పు చల్లుతుంది' అని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ తన రాజకీయాల కోసం భారత్‌పై వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో జట్టు కట్టిందని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కూడా ఇది బయటపడిందన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులను మన సైన్యం మట్టుబెట్టిందన్నారు. కానీ, హస్తం పార్టీ మాత్రం మన సైన్యానికి కాకుండా దాయాది దేశంలోని సైన్యానికి మద్దతిస్తోందన్నారు. పాక్ అబద్ధాలు కాంగ్రెస్ అజెండాలుగా మారుతున్నాయన్నారు. ప్రస్తుతం ఆక్రమణదారులకు, దేశ వ్యతిరేకులకు ఆ పార్టీ రక్షణ కవచంగా మారిందంటూ.. వారితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.'నేను శివభక్తుడిని. మీరు నన్ను ఎంత తిట్టినా.. శివుడిలా విషాన్ని గొంతులోనే దాచుకుంటా. కానీ, ఎవరికైనా అవమానం జరిగితే మాత్రం తట్టుకోలేను. గాయకుడు భూపెన్ హజారికాకు భారతరత్న ఇవ్వడం మంచి నిర్ణయమా కాదా? కానీ ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించినందుకు కాంగ్రెస్ పార్టీ అవమానించింది' అని మోదీ అన్నారు. ఈ సందర్భంగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని పేర్కొన్నారు. దీనికి ముందు దరంగ్ జిల్లాలోని మంగల్‌డోయ్‌లో రూ.6,300 కోట్ల విలువైన ఆరోగ్య, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. దరంగ్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్ నిర్మాణంతో పాటు, నర్సింగ్ కాలేజీ, జీఎన్‌ఎమ్ పాఠశాలను ప్రారంభించారు.

## ఆయన సేవలు చిరస్మరణీయం

భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు. ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం. విశ్వేశ్వరయ్య గారి జయంతి సందర్భంగా ఇంజనీర్లందరికీ ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు అంటూ ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారాయన.మోక్షగుండం విశ్వేశ్వరయ్య.. 1861 సెప్టెంబర్ 15న కర్ణాటకలోని ముద్దెనహల్లి గ్రామంలో జన్మించారు. ఆయన పూర్వీకులు ఆంధ్రప్రదేశ్‌లోని మోక్షగుండం గ్రామానికి చెందినవారు. పుణేలో సివిల్ ఇంజనీరింగ్ చదువు పూర్తి చేసిన మోక్షగుండం.. బొంబాయ్ ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం ప్రారంభించారు. ఆటోమేటిక్ వరద గేట్ల వ్యవస్థను రూపొందించి, ఖడక్‌వాస్లా, గ్వాలియర్, కృష్ణరాజసాగర్ డ్యామ్‌లలో విజయవంతంగా అమలు చేశారు. 1912-1918 మధ్య మైసూరు సంస్థానానికి ఇంజనీర్ మోక్షగుండం దివానుగా పనిచేశారు. మైసూర్ సోప్ ఫ్యాక్టరీ, ఐరన్ & స్టీల్ కంపెనీ వంటి సంస్థల స్థాపనలో కీలక పాత్ర వహించారు. ఇంజనీరింగ్ రంగంలో ఆయన అందించిన సేవలకుగానూ 1955లో అప్పటి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించింది. అంతేకాదు.. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి **Knight Commander of the Indian Empire** బిరుదు కూడా మోక్షగుండం విశ్వేశ్వరయ్య పొందారు. భారత ఇంజనీరింగ్ రంగానికి ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఆయన జన్మదినం సెప్టెంబర్ 15ను ఇంజనీర్స్ డేగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాం.గ్రూప్-1 జవాబు పత్రాలను పునర్ మూల్యాంకనం చేయించాలని.. లేదంటే పరీక్షలను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సిగ్గుచేటన్నారు. తప్పు దిద్దుకోకుండా అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం సరికాదని చెప్పారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగుల తరఫున తమ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. అసెంబ్లీలో నిలదీసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.కామారెడ్డి జిల్లాలో యూరియా కోసం రైతులను పోలీసు స్టేషన్‌కు తరలించిన ఘటనపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన శనివారం ఎక్స్ వేదికగా వీడియోలను పోస్ట్ చేశారు. భూమి కోసం పోరాడిన లగ చర్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల రైతుల పై అక్రమ కేసులు బనాయించి సంకెళ్లు వేశారని ఆరోపించారు. నేడు బస్తా యూరియా కోసం పోలాలు వదిలి పోలీస్ స్టేషన్లకు వెళ్లి పడిగాపులు కాసే దుస్థితిని రైతన్నకు తెచ్చారని మండిపడ్డారు. దేశానికి అన్నం పెట్టే రైతులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నేరస్తులా? అని ప్రశ్నించారు. నీ చేతగాని పాలనతో రైతులను అరిగోస పెడుతున్నావని సీఎంను నిలదీశారు. అన్నదాతలను నడిరోడ్డుకు ఈడ్చి వికృతానందం పొందుతున్నావు.. రైతులను పోలీస్ స్టేషన్లలో పెట్టి ఎరువులు పంపిణీ చేసే పరిస్థితులు తెచ్చిన నువ్వు చరిత్ర హీనుడిగా మిగిలిపోక తప్పదని విమర్శించారు.రైతులను నేరస్తులుగా పోలీసు స్టేషన్లలో కూర్చోబెట్టిన నీ దుర్మార్గ వైఖరిని యావత్ తెలంగాణ సమాజం గమనిస్తోందని, తగిన సమయంలో బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. కాగా, తాజాగా కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో రైతులను కట్టడి చేయలేక, పోలీస్ స్టేషన్‌లో యూరియా టోకెన్లు సొసైటీ సిబ్బంది పంపిణీ చేసింది. కొందరికి మాత్రమే యూరియా టోకెన్లు సిబ్బంది పంపిణీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన వాతావరణం నెలకొంది.సిద్దిపేటకు మంజూరైన బీడీఎస్ కళాశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొడంగల్‌కు తరలించుకుపోయిందని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శించారు. తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ కాలేజీని మళ్లీ సిద్దిపేటకు తీసుకొస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలోని వైశ్య భవన్‌లో ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ఒక సమాజ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, దానికి ఉపాధ్యాయులే కీలకమని అన్నారు.

## మహిళా సాధికారత కమిటీ సదస్సులో ఫలవంతమైన చర్చలు

తిరుపతి: చట్టసభల మహిళా సాధికారత కమిటీ జాతీయ సదస్సులో మొదటి రోజు ఫలవంతమైన చర్చలు జరిగాయని, ప్రారంభోత్సవం అనంతరం రెండు అంశాలపై చర్చించామని మహిళా సాధికారత పార్లమెంటరీ కమిటీ చైర్ పర్సన్ పురందేశ్వరి తెలిపారు.కేంద్రంతో పాటు వివిధ రాష్ట్రాలలో మహిళల కోసం కేటాయిస్తున్న నిధుల వినియోగం, డిజిటల్ సాంకేతికత పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై చర్చించామన్నారు.సాంకేతికంగా మహిళలకు ఎదురయ్యే సవాళ్లు, పరిష్కారాలపై చర్చ సందర్భంగా రాజ్యసభ సభ్యురాలు సుధామూర్తి మాట్లాడారు. మారుతున్న సాంకేతికతను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. ఏఐ, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీపై మహిళలు అవగాహన పెంచుకోవాలని సూచించారు. స్టెమ్ విభాగంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్నారు.మహిళా సాధికారతకు అనేక పథకాలు తీసుకొచ్చామని పార్లమెంట్ కమిటీ (మహిళా సాధికారత) చైర్‌పర్సన్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.బేటీ బచావో-బేటీ పడావో, మహిళా సమ్మాన్ నిధి సహా అనేక పథకాలు వచ్చాయని చెప్పారు. తిరుపతిలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నేతృత్వంలో నిర్వహించిన జాతీయ తొలి మహిళా సాధికారత సదస్సులో పురందేశ్వరి మాట్లాడారు. సామాజిక అడ్డంకులను అధిగమించి అనేక మంది మహిళలు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. మహిళల ఆర్థిక, విద్య, రాజకీయ సమానత్వం కోసం పోరాడుతున్నామని చెప్పారు. ప్రజలతో గడపలేక పోయారంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో వర్గవైషమ్యాలతో రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్న వారిని ఈ పర్యటనతో మోదీ ఘోరంగా అవమానించారన్నారు. మోదీ పర్యటనను ఆయన పిట్ స్టాప్‌గా అభివర్ణించారు. 'రెండేళ్లకుపైగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనల్లో సుమారు 300 మంది చనిపోగా, 1,500 మంది గాయపడ్డారు. మరో 67 వేల మంది నిరాశ్రయులయ్యారు. ఇంత జరుగుతున్నా ఇప్పటివరకు అటువైపు కన్నెత్తి కూడా చూడని ప్రధాని మోదీ ఇప్పుడు హడావుడిగా ఇంఫాల్ నుంచి చురాచాంద్‌పూర్ వరకు రోడ్ షో చేపట్టడమేంటి?'అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. సహాయ శిబిరాల్లోని ప్రజల మొర ఆలకించకుండా పిరికితనంతో తప్పించుకోవడానికే మోదీ షో చేపట్టారని ఎక్స్‌లో ఖర్గే వ్యాఖ్యానించారు. పర్యటనకు వెళ్లిన మోదీ ఘనమైన స్వాగత కార్యక్రమాలను ఏర్పాటు చేయించుకోవడం బాధితుల గాయాలను మరింతగా పెంచడమేనన్నారు. ఇలాంటి చర్యలతో మోదీలో పశ్చాత్తాపం గానీ, అపరాధ భావన కానీ లేవని వెల్లడవుతోం దన్నారు. మణిపూర్‌లో అశాంతి కొనసాగుతున్న గత 864 రోజుల సమయంలో 46 విదేశీ పర్యటనలు చేసిన మోదీకి, మన పౌరులతో రెండు సానుభూతి మాటలు పంచుకునే తీరికే దొరకలేదా అని ప్రశ్నించారు. మణిపూర్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా అసమర్థత బయటపడిందన్నారు.

# పెన్షన్లు పెంచకుంటే ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

- ప్రభుత్వం స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు
- జగదేవపూర్ కార్యాలయం ముట్టడి విజయవంతం



**గాయత్రి వార్తలు:** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తుదారుల మరియు ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండల తహసిల్దార్ కార్యాలయం ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను మరియు చేయూత పింఛన్దారు లను మోసం చేస్తుందని అన్నారు అన్నారు. మా ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని మరియు చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు గత రెండు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ ధరలు అనేక పోరాటాలు సభలు చేస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు వచ్చినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షన్లు పెంచకుంటే కొత్త పెన్షన్ ఇవ్వకుంటే అన్ని వర్గాలను కలుపుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు జగదేవ్పూర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి వికలాంగులు వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు చేతివృత్తుల కార్మికులు పెన్షన్లు తీసుకునే ప్రతి ఒక్కరు కొత్తగా పెన్షన్ల అప్లై చేసుకునే వారు భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం జగదేవపూర్ తహసిల్దార్ కి వినత వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమం లోవి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు మాసపాక యాదగిరి వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకిషన్ ఉపాధ్యక్షులు కర్రయ్య ఎం ఎస్ పి గడ్డం వెంకటేష్ ఎమ్మార్పీఎస్ వట్టిపల్లి గ్రామ అధ్యక్షులు కుమార్ తిగుల ఆంజనేయులు విహెచ్పిఎస్ మండల బాలకిషన్ పోసాన్ పల్లి రమేశ్, పోసాన్ పల్లి కిష్టయ్య, సాయిలు, ఉపాధ్యక్షులు కడప కుమార్ తిగుల్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షులు మాసపక నరసింహులు, జేఏసీ ఉపాధ్యక్షులు యాదగిరి వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఒంటరి మహిళలు బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచడం చేతకాని సీఎం వెంటనే రాజీనామా చేయాలి

- ఎమ్మార్పిస్ రాష్ట్ర నాయకులు మైస రాములు మాదిగ
- ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జ్ ఉబ్బని ఆంజనేయులు మాదగ



**గాయత్రి వార్తలు:** గజ్వేల్ పట్టణంలోని ఐఓసీ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో వికలాంగులు వితంతువుల వృద్ధాప్య ఒంటరి మహిళలు గీతా కార్మికులు బీడీ కార్మికులు చేనేత కార్మికుల పింఛన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా, అనంతరం మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేత.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 పెన్షన్ ఇస్తామని వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు గీత నేత బీడీ కార్మికుల పెన్షన్ 2000 నుండి 4000 కు పెంచుతానని రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారు హామీకి కట్టుబడిన పెన్షన్ దారుల నుండి రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల పెన్షన్ దారుల ఓట్లను దండుకొని ఈరోజు గద్దనెక్కడం జరిగింది.ఇప్పటికి ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని పాత పెన్షన్లను సీఎం రేవంత్ రెడ్డి రెట్టింపు చేసి ఇస్తాఅన్న వాగ్దానం మర్చిపోయినరన్నారు.రేవంత్ రెడ్డిని అడగాల్సిన ప్రతిపక్షాలు వాళ్లు వాళ్ల పార్టీ కార్యక్రమాలు చేసుకుంటున్నారు తప్ప పెన్షన్ దారుల గురించి ఒక్క మాట్లాడకపోవడం సిగ్గుచేటు అన్నారు. పక్క రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డిగారి రాజకీయ గురువు చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే కొత్త పెన్షన్లు పెంచుతానని రెండు నెలల బకాయి తోపాటు పెంచిన పెన్షన్లు అందిస్తూ ఉన్నాడు అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో పెన్షన్లు సరిగా అందించకపోవడంతో పాటు కొత్త పెన్షన్లు ఉన్న పెన్షన్లను పెంచి ఇస్తామని ఇచ్చిన హామీ మర్చిపోయాడని అన్నారు ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పెన్షన్లు పెంచాలి లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంచలంచలుగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేసి ప్రభుత్వానికి స్తంభింప చేస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ నాయకులు నల్ల రవి ,ఎండి రహీం, మైస హరికృష్ణ మైస శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు రాజు, పెద్ద ఎత్తున పెన్షన్ దారులు పాల్గొన్నారు.

# చల్లా నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు..





**గాయత్రి వార్తలు:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీయుఎఫ్ఐడీసీ ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 124ఆల్విన్ కాలనీ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్, హాఫీజ్ పేట్ డివిజన్,కొండాపూర్, శేరిలింగంపల్లి డివిజన్ డివిజన్ లలో టిపీసీసీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, మాధాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బర్త్ డే కేక్ లు కట్ చేసి అంగ రంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జన్మదినవేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,నాయకరాళ్ళు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,నాయకురాళ్ళు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకురాళ్ళు కార్యకర్తలు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు తదనంతరం అందరూ కలిసి మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని చంద్ర గార్డెన్ నందు నిర్వహించిన జన్మదిన వేడుకల్లో పాల్గొనటం జరిగింది.ఈకార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు, నాయకులు మధుయాష్కి గౌడ్ ,స్పోర్ట్స్ ఛైర్మన్ మరియు రంగారెడ్డి జిల్లా ఇంఛార్జ్ శివసేన రెడ్డి ,నియోజకవర్గం నాయకులు,టీపీసీసీ లేబర్ సెల్ నాయకులు,మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు,డీసీసీ నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

# పెన్షన్లు పెంచకుంటే గద్దె దిగిపో....

- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జిఎస్ మందకుమార్ మాదిగ
- ఎమ్మెస్ పి జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ



**గాయత్రి వార్తలు:** పెన్షన్ దారులతో సిద్దిపేట అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం చుంచు రమేష్ మాదిగ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగింది. ముఖ్య అతిథి మంద కుమార్ మాదిగ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి సామ్రాట్ ప్రకాష్ మాదిగ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెస్ ఎఫ్ పాల్గొనడం జరిగింది. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశానుసారం సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఆయా జిల్లాల లోనీ మండల కేంద్రాలను ముట్టడించాలని పిలుపు మేరకు ఈరోజు సిద్దిపేట అర్బన్ మండలంలో పెన్షన్ దారులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళ, బీడీ, గీత, చేనేత, దారులతో పెద్ద ఎత్తున ముట్టడించి సిద్దిపేట అర్బన్ ఎమ్మార్వో గారికి పెన్షన్ల ను పెంచాలని వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద కుమార్ మాదిగ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి చుంచు రమేష్ మాదిగ సిద్దిపేట అధికార ప్రతినిధి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది సీఎం రేవంత్ రెడ్డి గారు ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మరియు పేద బడుగు బలహీన వర్గాలకు వచ్చే పెన్షన్ పెంచాలని లేనిపక్షంలో సీఎం పదవి నుండి వైదొలగాలని మీడియా రూపకంగా తెలియజేస్తూ ఈనెల 20 తారీకున గ్రామాల్లోని గ్రామ పంచాయతీల వద్ద నిరసన కార్యక్రమం ఉంటుందని తర్వాత నెల రోజులపాటు రిలే నిరాహార దీక్షలు కూడా ఉంటాయని అప్పటికి సీఎం స్పందించకుంటే హైదరాబాదు లో పెద్ద ఎత్తున మహా ధర్నాను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెరిక ప్రశాంత్ మాదిగ మరియు గాడ్చెర్ పల్లె, బూరుగుపల్లె, పొన్నాల, లింగారెడ్డి పల్లె, తదితర వార్డు గ్రామాలు పాల్గొనడం జరిగింది.

# ప్రైమరీ స్కూల్ లో ఫ్లోరింగ్ నిర్మించిన : నరిడికొ వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్.




**గాయత్రి వార్తలు:** కేపీహెచ్బీ కాలనీ రోడ్ నెంబర్ -2 అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మీనా కుమారి తమ పాఠశాల విద్యార్థులకు సౌకర్యార్థం పాఠశాల ప్రాంగణంలో ఫ్లోరింగ్ కొరకై కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ , నరిడికొ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ఛైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ని కోరగా వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ వారి ఆర్థిక సహాయంతో ఫ్లోరింగ్ నిర్మించి అసోసియేషన్ ఛైర్మన్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ చేతుల మీదుగా ప్రారంభింపబడినది.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ బిల్డర్ అసోసియేషన్ వారు ప్రతి ఏటా చేసే సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు ఫ్లోరింగ్ నిర్మించబడినదని , విద్యను బోధించే ఒక వాలంటరీ సంవత్సరం పాటు జీతభత్యం అసోసియేషన్ ద్వారా అందజేయబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నరిడికొ వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి .లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కె .వి .ప్రసాద్ రావు, ట్రెజరర్ కొర్రపాటి సుభాష్ బాబు మరియు సభ్యులు డి . కోటేశ్వరరావు, ఎం . పవన్ నాయుడు, కే . లక్ష్మీపతి రాజు, పేరలి ఏబు, కే .శ్రీనివాసరావు మట్ట రమేష్ , కట్ట వెంకట్రావు, అద్దంకి సురేష్, ఎన్ . దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు గిట్టుబాటు ధర కల్పించండి తలపా దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి)**



రైతులు వరి పంటకు గిట్టుబాటు ధర లేక తీవ్రమైన అప్పుల ఊబిలో కూరుకుపోతూ వారి కుటుంబాలను పణంగా పెడుతున్నారు, కావున వెనువెంటనే ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నాము.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముక లాంటి వారిని కానీ నేడు రైతులు పంటలకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ వ్యయం అధికమవడం అదేవిధంగా దిగుబడి రాకపోవడంతో అనేక రకాలుగా రైతులు నష్టపోతున్నారని రైతుల నష్ట నివారణ చర్యలను ప్రభుత్వం త్వరగా చేపట్టి రైతులను ఆదుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండలం యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు,మహేష్, సంతోష్, జోసెఫ్,చరణ్,అల్లావుద్దీన్, సారథి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# టీటీడీకి ఎలక్ట్రిక్ వాహనం విరాళం

**తిరుమల,సెప్టెంబర్ 15, గాయత్రి వార్తలు:**
**( రిపోర్టర్- రంజిత్ చిత్తూరి)**



బెంగుళూరుకు చెందిన టివోల్ట్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ.15,94,962 విలువైన మొంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ e-SCV వాహనాన్ని సోమవారం టీటీడీకి విరాళంగా అందించింది ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తాళాలను శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథంకు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు

# MRO కార్యాలయం ఎదుట APTFనిరసన

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**



ఆంధ్ర ప్రదేశ్ "టీచర్స్ ఫెడరేషన్" రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిరసన వారం లో భాగంగా పాత తాలూకా కేంద్రాల ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది పెండింగ్లో ఉన్న ఆర్థిక బకాయిలు అన్ని విడుదల చేయాలి అని,నాలుగు డిఏలను వెంటనే విడుదల చేయాలి అని , పి ఆర్ సి ను ప్రకటించి ప్రకటించాలని ప్రధాన డిమాండ్లతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిలర్ గొబ్బిళ్ళ కృష్ణయ్య , కావలి మండల అధ్యక్షులు కె. రఘునాథరావు, ప్రధాన కార్యదర్శి బూచి. మధుసూదన్ రావు, బోగోలు నాయకులు సంజీవ్, జలదంకి సీనియర్ నాయకులు వై వి నాగేశ్వర రావు, రామారావు , కట్టా సీనయ్య కృష్ణ ప్రసాద్ ,రాజేష్,సంజీవ్, సుబ్రహ్మణ్యం, మహేష్ , ఏడుకొండలు,తదితరులు పాల్గొన్నారు

# బాలీవుడ్ పరిస్థితులు అప్పుడే అర్థమయ్యాయి - ప్రియాంక చోప్రా



2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని సొంతం చేసుకున్న అనంతరం నటి ప్రియాంక చోప్రా ఇండస్ట్రీకి వచ్చి స్టార్‌గా ఎదిగారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను సొంత నిర్మాణసంస్థను ప్రారంభించడానికి గల కారణాన్ని వెల్లడించారు. 2015లో తాను పర్పుల్ పెబుల్ పిక్చర్స్‌ను స్థాపించడానికి బాలీవుడ్ పరిస్థితులే కారణమన్నారు. “2000 సంవత్సరం మిస్ వరల్డ్ కిరీటం గెలుచుకున్న తర్వాత ఇండస్ట్రీలో ఆఫర్లు వచ్చాయి. హిందీ, తమిళ సినిమాల్లో నటించడం మొదలుపెట్టా. ఆ తర్వాత రెండేళ్లకు బాలీవుడ్ పరిస్థితులు అర్థమయ్యాయి. సినీనేపథ్యం లేకుండా ఇండస్ట్రీకి వచ్చినవారిని ఎంత చులకనగా చూస్తారో తెలుసుకొన్నాను. తరతరాలుగా ఇండస్ట్రీలో కొనసాగుతున్నవారు స్టార్‌లుగా ఉన్నారు. అలాంటప్పుడు బయట నుంచి వచ్చినవారు పరిశ్రమలో కొనసాగడం అంత సులభం కాదు. కానీ, నేను ఎంతో కష్టపడి ఆఫర్లు అందుకొని సక్సెస్ అయ్యాను. ఏదైనా పట్టుదలతో ప్రయత్నిచడం నా అలవాటు. నేను ఇబ్బందిపడినట్లు ఎవరూ పడకూడదనే ఉద్దేశంతో.. సినీ నేపథ్యం లేకుండా కొత్తగా ఇండస్ట్రీకి వచ్చేవారిని ప్రోత్సహించడానికే నిర్మాణసంస్థను స్థాపించాను” అని ప్రియాంక తెలిపారు. ప్రియాంక నిర్మాణసంస్థలో 2016లో సంతోశ్ మిశ్రా దర్శకత్వంలో వచ్చిన భోజ్‌పురి మొదటి సినిమాగా విడుదలైంది. ఆ తర్వాత ఆమె నటించిన పలు చిత్రాలు విడుదలై విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రియాంక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం SSMB 29లో నటిస్తున్నారు. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఇది రూపొందుతోంది.

# రాజాసాబ్ పాటల ప్రయాణం..



‘ది రాజాసాబ్’తో సంక్రాంతి బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు ప్రభాస్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని మారుతి తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది. ముగింపు దశలో ఉన్న ఈ సినిమా ఈ నెల 18నుంచి కేరళలో కొత్త షెడ్యూల్ ప్రారంభించుకోనుందని సమాచారం. దాదాపు వారం పాటు సాగే ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌పై ఓ పాట చిత్రీకరించనున్నారని.. దీనికి ప్రేమ్ రక్షిత్ మాస్టర్ నృత్యరీతులు అందిస్తారని తెలిసింది. ఇక దీని తర్వాత అక్టోబరులో గ్రీస్‌లో మరో షెడ్యూల్ మొదలు కానుందని.. అక్కడే మూడు పాటలు తెరకెక్కిస్తారని తెలుస్తోంది. రొమాంటిక్ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబవుతున్న ఈ సినిమాలో ప్రభాస్ రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. ఈ చిత్ర తొలి ట్రైలర్‌ను వచ్చే నెల ‘కాంతార: చాప్టర్ 1’ సినిమాతో పాటుగా విడుదల చేయనున్నారు. అలాగే మొదటి గీతాన్ని ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా అక్టోబరు 23న బయటకు వదలనున్నారు. ఈ సినిమా జనవరి 9న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తుండగా.. కార్తీక్ పళని ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# అప్పుడు ఇడ్లీ తినడానికి కూడా డబ్బులు లేవు: ధనుష్

ఇటీవలే ‘కుబేర’తో ధనుష్ హిట్‌ను సొంతం చేసుకున్నారు. ఇప్పుడాయన స్వీయ దర్శకత్వంలో రానున్న సినిమా ‘ఇడ్లీ కొట్టు’ . అక్టోబర్ 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఆ కార్యక్రమంలో ధనుష్ మాట్లాడుతూ తన చిన్నతనాన్ని గుర్తుచేసుకున్నారు.“నా చిన్నతనంలో రోజూ ఇడ్లీ తినాలనిపించేది. కానీ, అప్పుడు నా దగ్గర డబ్బులు లేవు. ఇప్పుడు డబ్బులు ఉన్నాయి.. కానీ, నా చిన్నతనంలో ఇడ్లీ




తినేప్పుడు ఉన్న ఆనందం, రుచి ఇప్పటి రెస్టరంట్‌లలో ఉండడం లేదు. ఈ చిత్రం నిజజీవితం ఆధారంగా తెరకెక్కింది. ఎంతోమందికి స్ఫూర్తినిస్తుంది” అని తెలిపారు. ఇక ట్రోల్స్ చేసేవారి గురించి మాట్లాడుతూ.. “అసలు ‘హేటర్స్’ అనే కాన్సెప్టే లేదు. ఎందుకంటే అందరూ హీరోలందరి సినిమాలు చూస్తారు. ఎవరో 30 మంది ఒక టీమ్‌గా ఏర్పడి 300 ఫేక్ ఐడీలను క్రియేట్ చేసుకొని.. వారి మనుగడ కోసం కొందరు హీరోలపై కావాలని ద్వేషం వ్యక్తంచేస్తున్నారు. కానీ, ఆ 30 మంది కూడా సినిమా చూస్తారు. బయట కనిపించే దానికి రియాలిటీకీ చాలా తేడా ఉంటుంది” అని ధనుష్ చెప్పారు. ఇదే వేదికపై ఆయన మరో సినిమాను ప్రకటించారు. త్వరలోనే వెట్రిమారన్ దర్శకత్వంలో ‘వడ చెన్నై’ సీక్వెల్‌లో నటించనున్నట్లు తెలిపారు.ఇక ఇడ్లీ కొట్టు విషయానికొస్తే.. ఇందులో ధనుష్ సరసన నిత్యామేనన్ నటిస్తున్నారు. విజయవంతమైన ‘తిరు’ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న చిత్రమిది. ఈ చిత్రంలోప్రకాశ్‌రాజ్, షాలినీ పాండే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. గ్రామీణప్రాంత నేపథ్యంలో రూపొందింది.

# ఉపేంద్ర దంపతుల ఫోన్లు హ్యాక్.. వాటికి స్పందించొద్దంటూ నటుడి విజ్ఞప్తి




రోజురోజుకూ సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. సామాన్యులే కాదు సెలబ్రిటీలనూ సైబర్ కేటుగాళ్లు మాయలో పడేస్తున్నారు. కన్నడ ప్రముఖ నటుడు ఉపేంద్ర దంపతులకు ఇదే పరిస్థితి ఎదురైంది. తన భార్య ప్రియాంక ఆర్డర్ చేసిన వస్తువుకు సంబంధించి సోమవారం ఉదయం ఒకరు కాల్ చేశారని, కొన్ని హ్యాష్‌ట్యాగ్స్, నంబర్లు ఎంటర్ చేస్తే డెలివరీ అవుతుందని చెప్పాడని, ఆ తర్వాత ఫోన్ హ్యాక్ అయిందని తెలిపారు. తర్వాత తన ఫోన్ కూడా హ్యాక్ అయిందని, డబ్బు కోరుతూ తమ ఫోన్ నంబర్లు/సోషల్ మీడియా ఖాతాల నుంచి మెసేజ్‌లు వస్తే స్పందించొద్దన్నారు. తమ నంబర్ల నుంచి ఎవరైనా ఫోన్ చేసి మనీ అడిగితే పంపొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా అభిమానులకు సూచించారు. ఎక్స్ వేదికగా ఉపేంద్ర వీడియో పోస్టు చేశారు.

# నా అతినమ్మకంతో పరాజయాన్ని మూటగట్టుకున్నా!



“లాల్‌సింగ్ చద్దా’ ముందు వరకూ నేను చేసిన సినిమాలన్నీ హిట్ మీద హిట్ కొట్టడంతో ఈ చిత్ర విషయంలో అతి నమ్మకం ఎక్కువైంది. దీంతో పరాజయాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింద”న్నారు బాలీవుడ్ అగ్రహీరో ఆమిర్ ఖాన్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా 2022లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేపోయింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమిర్ మాట్లాడూతూ.. “నేను నిర్మించే ప్రతి సినిమా బడ్జెట్ విషయంలో జాగ్రత్తగా ఉండటం నాకు అలవాటు. కథకు ఏది అవసరమో దాన్నే ఎంపిక చేసుకుంటా. ఈ సినిమా చేయడం వల్ల ఇంత లాభం వస్తుందనే విషయంపై కాకుండా నష్టాల పాలవ్వకుండా చూడటమే నా ప్రథమ కర్తవ్యం. కానీ ‘లాల్ సింగ్ చద్దా’ విషయంలో దాన్ని విస్మరించా. దీనిపై చాలా నమ్మకంగా ఉన్నా. ఇక్కడే నేను తప్పు చేశా. నా అంచనా తప్పింది. బడ్జెట్ విషయంలో పరిమితులు పెట్టుకోపోవడంతో నష్టాలు మిగిల్చింది. ‘దంగల్’కు ఇండియాలో రూ.385 కోట్లు వచ్చాయి. ‘లాల్ సింగ్ చద్దా’ కనీసం రూ.100–200కోట్లు వస్తాయని అనుకున్నా. కానీ ఈ సినిమా ఫుల్ రన్ పూర్తయ్యే నాటికి రూ.200కోట్ల నష్టాన్ని మిగిల్చింద”ని చెప్పుకొచ్చారు.

# ఏడాది ఆఖర్లో ప్రేమ మొదలు



వైవిధ్యమైన సినిమాలు, యువతరం మెచ్చే సిరీస్‌లను ఎంచుకుంటూ ఆకట్టుకుంటోంది బాలీవుడ్ నాయిక అనన్య పాండే. ఆమె, కార్తిక్ ఆర్యన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ‘తూ మేరీ మై తేరా.. మై తేరా తూ మేరీ’. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో సరికొత్త ప్రేమకథగా సమీర్ విద్వాన్స్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది చిత్రబృందం. “ఈ సంవత్సరం మీ చివరి రోజును మాతో పంచుకోబోతున్నారు. ఈ ఏడాది ముగుస్తుంది కానీ ప్రేమ మొదలవుతుంది. డిసెంబరు 31న థియేటర్లలోకి వస్తోందీ చిత్రం” అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో రూమిగా అనన్య, రే పాత్రలో కార్తిక్ కనిపించనున్నారు. కరణ్ జోహార్, అపూర్వ మెహతా సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# యామి ఇమ్రాన్ ‘హక్’



‘ధూమ్ ధామ్’ చిత్రంతో ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి హిట్‌ని తన ఖాతాలో వేసుకుంది బాలీవుడ్ నటి యామీ గౌతమ్. ఆమె, ఇమ్రాన్ హష్మీ జంటగా ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొంత కాలంగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. సుపర్ణ్ వర్మ తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ ప్రాజెక్టుకు సంబంధించిన మరో విషయం నెట్టింట్లో సందడి చేస్తుంది. తాజాగా ఈ సినిమాకు ‘హక్’ అనే పేరును ఖరారు చేసినట్లు, దీన్ని నవంబరు 7న విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. “ఈ చిత్రం మహిళల హక్కులకు మద్దతు ఇచ్చిన షా బానో వర్సెస్ అహ్మద్ ఖాన్ కేసు ఆధారంగా రూపొందించిన కోర్టు రూమ్ డ్రామా. ఇందులో ఇమ్రాన్ న్యాయవాదిగా కనిపించగా, యామి న్యాయం పోరాటం చేసే మహిళగా కనిపించనుంద”ని యామి సన్నిహిత వర్గాలు తెలిపాయి.